# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం 17 మే 2025

DIGITAL EDITION




# ట్రంప్ కు షాకిచ్చిన యాపిల్ సిఈవో

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్ లు వసూలు చేసే దేశాలలో ఒకటని అక్కడ అమ్మకం చాలా కష్టంగా ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ క్రమంలో దీనిపైన దుమారం కొనసాగుతున్న వేళ యూఎస్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపైన తాజాగా టిమ్ కుక్ స్పందించారు. ట్రంప్ కు ఊహించని షాక్ ఇచ్చారు. తయారీ భారతదేశంలోనేయాపిల్ భారత్ ను వదిలి వెళ్ళడం లేదని, యాపిల్ కంపెనీలు భారత్లో ఉత్పత్తులను కొనసాగిస్తాయి అని టిమ్ కుక్ వెల్లడించారు. త్వరలోనే ఐఫోన్లు తయారీని మరింత పెంచుతామని ఆయన ప్రకటన చేశారు. ఐఫోన్ 17 సిరీస్ తయారీ భారతదేశంలోనే ఉండబోతుందని టింకు తెలిపారు ఐఫోన్ 17 సిరీస్మోడల్ ను కూడా తయారు చేస్తామని టాటా ఎలక్ట్రానిక్స్ ముందుకు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే ఐఫోన్ 17 సిరీస్ తయారీని ఫాక్స్ కాన్ మొదలు పెట్టిందని టిమ్ కుక్ తెలిపారు. ఇక మరోవైపు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో తాజాగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు భారత్లో యాపిల్ కంపెనీల పెట్టుబడుల పైన కీలక వ్యాఖ్యలు చేశాయి. భారత్ నోటి నుంచి ఆపిల్ పండు లాక్కోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచిస్తున్న క్రమంలో, దీనిపైన క్లారిటీ ఇచ్చాయి.

# మళ్లీ కొవిడ్ విజృంభన



ప్రజా గొంతుక డెస్క్ కోవిడ్ మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. హాంకాంగ్, సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ భయం పట్టుకుంది. కొవిడ్‌తో పాటు అడినోవైరస్, రైనో వైరస్ వ్యాప్తి చెందుతోందిహాంకాంగ్‌లో 17, 13 నెలల చిన్నారులకు సోకింది వైరస్. ఈ నెల 3న తొలి కేసు నిర్ధారణ, వారంలోనే వేలల్లో కేసులు నమోదు అయ్యాయి.ఆసియా వ్యాప్తంగా కోవిడ్-19 ఇన్‌ఫెక్షన్లు నెలల తరబడి పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ టీకాలు తీసుకోవాలని ఆరోగ్య అధికారులు గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా బూస్టర్ షాట్లు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# నా మాటలను వక్రీకరించారు

ప్రజా గొంతుక డెస్క్ ఫైళ్ల క్లియరెన్స్ కు మంత్రులు డబ్బులు తీసుకుంటారంటూ తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ సోషల్ మీడియా వక్రీకరించి ట్రోల్ చేస్తుందని దీనిని ఆపకపోతే తాను సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేస్తానని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోని మంత్రులలంతా చక్కగా పనిచేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ వాళ్లు నన్ను ఎదుర్కోలేక నాపై దుష్ప్రచార దాడి చేస్తున్నారని..దమ్మెంటే కాళేశ్వరం, మిషన్ భగీరథ సహా బీఆర్ఎస్ హయాంలో స్కామ్ లపై చర్చకు రావాలని సురేఖ సవాల్ చేశారు.



# రాష్ట్రంలో భూగర్భ విద్యుత్ లైన్లు..!

ప్రజా గొంతుక డెస్క్ మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని తెలిపారు.మేరకు విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు. ఈ క్రమంలో ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న విద్యుత్ పరిస్థితిపై సీఎం రేవంత్ కు అధికారులు వివరించారు.ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ‘గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. 2025- 26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుంది. 2034-35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుంది. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నాం’ అని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.




# దేశం మొత్తానికి విద్యుత్ సరఫరా చేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ మన నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా.. భారతదేశానికి మొత్తం సరఫరా చేస్తామని మంత్రి నారా లోకేశ్ అన్నారు.సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు.. ఉద్యమం అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు నారా లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300ఎకరాల్లో రూ.22వేల కోట్లతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు.



# థియేటర్లపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు.

ప్రజా గొంతుక డెస్క్ థియేటర్లకు సంబంధించిన తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరుతూ తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఒక ప్రకటన జారీ చేసింది. తెలంగాణలోని ఎగ్జిబిటర్లు సినిమా థియేటర్లను కేవలం షేర్ ఆధారిత వ్యవస్థ ద్వారా నడపాలని లేదా పర్సంటేజ్ పద్ధతుల ఆధారంగా నిర్వహణకు సంబంధించి నిర్ణయం తీసుకున్నారని కొన్ని న్యూస్ ఛానెల్స్, సోషల్ మీడియా వేదికల్లో ప్రచారం జరుగుతోంది.వార్తలన్నీ పూర్తిగా అసత్యమని, ఇటువంటి ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని టీఎస్ఎఫ్‌సీసీ స్పష్టం చేసింది.





# సీడ్ కంపెనీలకు మంత్రి సీతక్క హెచ్చరిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాంహైదరాబాదులోని అగ్రికల్చర్ డైరెక్టరేట్ కార్యాలయంలో విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సీతక్క సమావేశం అయ్యారు.వాజేడు,వెంకటాపూర్ మండలాలతో పాటు కన్నాయిగుడెంలోనకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ పక్షంలో కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి, క్రిమినల్ చర్యలు చేపడుతామని హెచ్చరించారు.విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా, పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు.సందర్భంగా పలు సీడ్ కంపెనీల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి.నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను, రైతులను వివరాలను సేకరించి అనుగుణంగా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్కు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.నకిలీ విత్తనాలను సరఫరా చేసే సహించేది లేదని.క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో వేస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# డెంగ్యూ వ్యాధిని తరిమికొడదాం

డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తారా సింగ్ పిలుపు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య శాఖ శుక్రవారం అచ్చంపేటలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తారా సింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి ప్రమాదాన్ని ఎదుర్కోవాలంటే ప్రజలంతా చురుకైన పాత్ర పోషించాలని, ప్రతి ఒక్కరూ వారి ఇళ్లలో, పరిసరాల్లో దోమల నివాసాలను తొలగించాలని సూచించారు. "ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన విధంగా, నీటి నిల్వలపై మూతలు వేయడం, అవసరములేని ప్లాస్టిక్ సామగ్రిని తొలగించడం వల్ల డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చు," అని పేర్కొన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలపై మాట్లాడుతూ %-% మూడు నుంచి నాలుగు రోజుల్లో తలనొప్పి, కంటి వెనకాల నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. డెంగ్యూ నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలని, ప్రారంభ దశలోనే చికిత్స తీసుకోవడం వల్ల వ్యాధిని నియంత్రించవచ్చని సూచించారు. "ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవడం, పారాసెటమాల్ మాత్రలు వాడడం ద్వారా ఉపశమనం పొందవచ్చు," అని వెల్లడించారు.ప్రాథమిక దశలో గుర్తించకుండా మానేస్తే, ఈ వ్యాధి మూత్రపిండాలు, కాలేయం, గుండె, మెదడు వంటి అవయవాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించి ఇళ్లలో నిల్వ నీటిని తొలగించాలన్నారు. పనికిరాని టైర్లు, ప్లాస్టిక్ మూతలు, సీసాలు, కొబ్బరి చిప్పలు లాంటి వాటిని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్, పర్యవేక్షకులు హనుమంతు, రవీందర్ నాయక్,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులె ముద్దు

ఎంఈఓ గురువారావు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌతుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం లో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఈ గురువారావు హాజరైనారు. వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని గ్రామ పెద్దలను,పిల్లల తల్లిదండ్రులను కొరారు. ఉన్నతమైన భావిష్యత్తుకు విద్యనే పునాదని అన్నారు.గ్రామంలోని ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉన్నదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో,ప్రభుత్వ కళాశాలలలో చదువుకున్న వారికి పై చదువుల కోసం ఫ్రి విద్యా సీట్లు పొందే అవకాశం ఉన్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమము లో ప్రైమరీ హెడ్మాస్టర్ కె.నరసంహా రెడ్డి,ఉపాద్యాయులు ఉస్మాన్,అంజయ్య,రేవతి, శారధ,విజయ లక్ష్మి,కవిత, ఏచూరి విజయ మరియు విద్యార్డులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ చిట్యాల బుచ్చిరెడ్డి ఆశయాలను సాధిస్తాం

మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నింగికెగసిన ఎర్రజెండా.నేల రాలిన అరుణతార . అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి సహచరుడు కామ్రేడ్ చిట్యాల బుచ్చిరెడ్డి మరణించడం చాలా బాధాకరమని చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల బుచ్చిరెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. చిట్యాల బుచ్చిరెడ్డి చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో అనేక భూ పోరాటాలు.ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడిన సమరయోధుడు అని అన్నారు.చౌటుప్పల మండలంలో పార్టీ ప్రతిష్టకు ఎంతో కృషి చేశారని అన్నారు. క్రమశిక్షణకు .నిబద్ధతకు. నిస్వార్థ వ్యక్తి. బుచ్చి రెడ్డి అని అన్నారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు.చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్. నాయకులు చీర్క సంజీవరెడ్డి. గోశిక స్వామి.అంతటి అశోక్. బండారు నరసింహా. బోయ యాదయ్య.మదర్.కందాల రవీందర్ రెడ్డి.కృష్ణారెడ్డి. చిట్యాల నంద.ఆదిమూలం నందీశ్వర్.నివాళులర్పించడం జరిగింది.






# నూతన ఏసీపీని కలిసిన హెచ్.ఏ.ల్ఐ.యన్.టి.యు.సి నాయకులు

ప్రజా గొంతుక కూకట్ పల్లి

బాలానగర్ నూతన ఏసీపీ గా భాద్యతలు చేపట్టిన నరేష్ రెడ్డి ని ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూల బోకె తో శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ.... శాంతి భద్రతల విషయం లో ముక్కుసూటి గా పనిచేస్తానని అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ల్ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు మహమ్మద్ సిబ్గాతుల్లాహ్, హెచ్ఎడబ్ల్యు జాయింట్ సెక్రెటరీస్ డి.వెంకటపతి, నాగార్జున,ఆర్గనైసింగ్ సెక్రటరీ అబ్దుస్ షుకూర్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# నల్లగొండ మున్సిపాలిటీకి నూతనజనరేటర్,జెసిబి, ల్యాడర్, రోబోటిక్ జట్టింగ్ మిషన్ లు..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా: మే 15

నల్లగొండ పట్టణంను పట్టణాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచేందుకు నూతన వాహనాలు ప్రారంభించిన మంత్రి...పట్టణాన్ని పరిశుభ్రంగా,స్వచ్ఛంగా ఉంచాలని అన్ని రకాలుగా కాపాడుకోవాలని ప్రజలందరీకి పిలుపునిచ్చిన మంత్రి...కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు,లబ్దిదారులను, సంబంధిత ప్రభుత్వ అధికారుల ముందు వారి సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపారని లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.....బహుదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో పేద ప్రజల దగ్గర నుండి పైసలు వాసులు చేయడాన్ని సొసైటీ సభ్యులను తీవ్రంగా ఖండించారు.డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న త్రాగునీటి సమస్యలు, డ్రైనేజి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. ప్రభుత్వం నుండి వచ్చిన నోటీసుల వల్ల ఆందోళన చెందోద్దని ఆ నోటీసులకు రిప్లై లెటర్ రాసి సంబంధిత అధికారుల ఇవ్వాలని సూచించారు.పేద ప్రజలపై మళ్ళీ ఇలాంటివి పునరావృతం చేస్తే సాహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సాదు యాదవ్, సంబంధిత ప్రభుత్వ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు, బహదూర్ పల్లి సీనియర్ నాయకులు, డబుల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు, డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జండా ఊపి ర్యాలీని ప్రారంభించిన డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప

జోగులాంబ గద్వాల్ న్యూస్ ప్రతినిధి/ప్రజా గొంతుక

జోగులాంబ గద్వాల్ జిల్లా పాత డిఎంహెచ్ఓ ఆఫీస్ నందు ఈరోజు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు సార్ గారి ఆధ్వర్యంలో " మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవం" డిఎంహెచ్వో సార్ గారు ర్యాలీని ప్రారంభించారు. ఇట్టి ర్యాలీ గాంధీ చౌక్, పాత బస్టాండ్, పుర వీదుల గుండా నినాదాలతో కొనసాగించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి మన ఇంటి లోపల తిరిగే ఈడీస్ ఈజిప్టి అనే దోమ కట్టటం వలన ఆర్బో వైరస్ మన శరీరంలో ప్రవేశించడం వలన వస్తుందని ఈ దోమ పగటిపూట ఎక్కువగా కుడుతుందని, ఈ దోమకు మళ్ళీ మళ్ళీ కుట్టే స్వభావం ఉండటం వలన ఇంటిలోని ఒకరి కంటే ఎక్కువ మందికి డెంగ్యూ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని సార్ గారు తెలిపారు. కావున అందరు కూడా పరిసరాల పరిశుభ్రత నీరు నిలవ ఉండకుండగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి భాద్యత ఉందని సార్ గారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు అర్బన్ హెల్త్ సెంటర్ హెల్త్ సూపర్వైజర్ క్యాడర్ అందరూ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేకానంద పై తీవ్రస్థాయిలో మండిపడ్డ కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో పడుకుంటున్నట్లు తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పడుకోవడం లేదని ఎద్దేవా చేశారు. రోజులో 18 గంటల పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మెప్పు పొందడానికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎవరు ఊరుకోరని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ని హెచ్చరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.10 సంవత్సరాల కాల వ్యవధిలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసిఆర్ కు దక్కిందని ఈ విషయం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద కు కూడా తెలుసని వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పలు ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా వాటిని గుర్తు చేస్తూ వివేకానంద మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు.న్యాయస్థానం అంటే తమకు గౌరవం ఉందని వారు ఇచ్చిన ఆదేశాలను తప్పక పాటిస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే అత్యున్నత న్యాయస్థానం కాళేశ్వరం సంబంధించి భూములు విషయంతో పాటు ధర్నా చౌక్ ఎత్తివేయడంలో అలానే మరిన్ని విషయాల్లో కూడా వారి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని వాటి మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సంబంధించి కొందరు కావాలని కోర్టు మెట్లు ఎక్కి అభివృద్ధిని అడ్డుకునే దిశగా కృషి చేస్తున్నారని, ప్రజలందరూ వాటిని గమనిస్తున్నారని త్వరలోనే వారందరికీ కూడా తగిన బుద్ధి చెప్పే రోజు వస్తున్నది ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఒక ఎమ్మెల్యేగా చదువుకున్న వ్యక్తిగా ఇలాంటి అసత్యపు ప్రచారాలు మానుకొని అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని ఆయనకు హితోపలికారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి... ఎస్పీ శరత్చంద్ర పవర్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి ) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా: మే:15





గ్రామాల్లో యువత చెడు వ్యసనాలు అలవాటు పడకుండా గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామ అభివృధి నేర నియంత్రణకు తోడ్పడాలని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. గురువారం రాత్రి అమల మండలం కొత్తపల్లి గ్రామంలో మిషన్ పరివర్తన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య సత్స%శీ%బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఓకి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. ఎవరైనా గ్రామంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా, రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని తెలిపారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని,అన్నారు

# దాతృత్వం చాటుకున్న ఎంపీ రవిచంద్ర

ప్రజా గొంతుక /హైదరాబాద్/ మే /16



గల్ఫ్ లో మృతి చెందిన నిరుపేద నల్గొండ వాసి, సొంత ఖర్చులతో మృతదేహాన్ని స్వస్థలానికి రప్పించి దయాగుణం చాటిన ఎంపీ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన విశాల హృదయాన్ని,దయాగుణాన్ని, దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.బతుకుదెరువు కోసం పొట్ట చేతబట్టుకుని ఉన్న ఊరు వదిలి గల్ఫ్ బాట పట్టిన నల్లగొండ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి అక్కడ అకాల మృత్యువుకు లోనయ్యారు.అతని మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చే స్థోమత లేక కుటుంబ సభ్యులు ఎంపీ రవిచంద్రను సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.మరిన్ని వివరాల్లోకి వెళితే... నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన శ్రీరాములు బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లారు.ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన రియాద్ లోని ఒక ఆస్పత్రిలో చేరి వైద్య సేవలు పొందుతూనే తుది శ్వాస విడిచారు.విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో శ్రీరాములు మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించడం ఎలాగో,ఎవరిని కలవాలో,అందుకు ఎంత ఖర్చవుతుందో తెలియక, ఆర్థిక స్థోమత లేక దిక్కుతోచని పరిస్థితుల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకుల సాయంతో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించడం జరిగింది.ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి వారిని ఓదార్చి మనోధైర్యాన్నిస్తూ, అందుకు అవసరమైన అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ తగు ఏర్పాట్లు చేశారు.ఇందుకు గాను ఖర్చైన సుమారు 3 లక్షలు రూపాయలను ఎంపీ రవిచంద్ర భరించారు.దీంతో మృతదేహం విమానంలో హైదరాబాద్ ,ఆ తర్వాత బుధవారం రాత్రి స్వస్థలం వెలిమినేడు చేరింది.శ్రీరాములు కుటుంబ, సభ్యులు, బంధుమిత్రులు,స్థానికులు ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు వీరాసింగ్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మే:15




పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని అన్నారు మదారిగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరాసింగ్, జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం,పుట్ట గుండ్లపల్లి తాండకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీర మరణం పొందడం మనసు కలచివేసింది అని అన్నారు. పాకిస్తాన్- భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సత్యసాయి జిల్లా వాసి.మురళి నాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే గాక,దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దొంబర కులస్తులకు ఎస్సీ సర్టిఫికెట్ కోసం కొన్ని రోజుల నుండి...

కృషిచేసిన ఆకుల రామచందర్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 16( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ధోంబర కులం వారికి %బాజ% కులం సర్టిఫికెట్స్ లేనందువలన, వారి పిల్లల భవిష్యత్తు ఇబ్బంది పడిన పరిస్థితులలో, వారి యొక్క దొంబర రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, ఉమ్మడి మహబూబ్నగర్ ఎస్సీ 57 ఉప కులాల జిల్లా అధ్యక్షుడు హోలియ దాసరి ఆకుల రామచంద్రుడు స్పందించి, వారి యొక్క సమస్యలను విని, ఎమ్మార్వో ఆఫీస్ నందు, వారి యొక్క సమస్యలను ఎమ్మార్వోకు వినిపించి, కొన్ని నెలలపాటు నిరంతరంగా, వినతి పత్రాలు ఇస్తూ, జీవో కాపీలను ఇస్తూ, దొంబర కులస్తుల జీవన విధానమును, వారి యొక్క స్థితిగతులను వివరిస్తూ నేడు వారికి ఎస్సీ కులం సర్టిఫికెట్స్ రా వటానికి కృషి చేసినటువంటి హోా లియ దాసరి ఆకుల రామచందర్, ఎస్సీ 57 ఉప కులాల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షునికి, మేము ఎంతో రుణం పడి ఉంటామని, ధోంబర కులస్తులు కృతజ్ఞతతో తెలపడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్సి 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు దొబ్బర దివాకర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు రామచందర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.




# కంచె గచ్చిబౌలి కుంభకోణంలో రేవంత్ రెడ్డి తో పాటు బిజెపి ఎంపీ పాత్ర ఉంది కాబట్టే దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టడం లేదు

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రజా గొంతుక హైదరాబాద్**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో ప్రభుత్వం రాత్రికి రాత్రి బుల్డోజర్లతో చేసిన అరాచకత్వంపై సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని మొట్టికాయలు వేస్తూ ఇచ్చిన తీర్పుపై నగరంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, అనిల్ జాదవ్ లతో కలసి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం హెచ్సీయూలోని కంచె గచ్చిబౌలి లోని 400 ఎకరాల అటవీ భూమిలో చేసిన అరాచకత్వంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చంపపెట్టని, సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ ప్రజలంతా స్వాగతిస్తున్నారని. రాష్ట్రంలో గుంట నక్క పాత్ర ఎవరు పోషిస్తున్నారు అనేది స్పష్టమైనదని, భూముల వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి గుంటనక్కలా వ్యవహరిస్తున్నారు. కంచ గచ్చిబౌలిలో అడవులను నాశనం చేస్తూ ఎందుకు వారాంతపు సెలవుల్లో, కోర్టులు పనిచేయని వేళల్లో దొంగ చాటున భూములు అమ్ముకోవాల్సిన అవసరం ఏమిటి...? గుంట నక్క ఎవరు...?ని ప్రత్యక్షంగా, పరోక్షంగా సుప్రీంకోర్టు ప్రశ్నించడం చూస్తున్నామన్నారు.కేవలం 10,000 కోట్ల రూపాయలకు కక్కుర్తి పడి పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన రేవంత్ రెడ్డి గుంట నక్కల దొరికిపోయినట్టు స్పష్టమవుతుందన్నారున్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన, గడ్డి పెట్టిన రేవంత్ రెడ్డిలో మార్పు రావడం లేదన్నారు.రాజకీయ స్వార్థం కోసం ఏ విధంగా ప్రజలను మోసం చేశారో కోర్టులను కూడా మోసం చేయాలని చూస్తే కోర్టులు ఇచ్చే చెంప దెబ్బ లాంటి తీర్పులను చూస్తా ఉంటే సీఎం మానసిక స్థితి, వ్యవహారం ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గతంలో చాలా సందర్భాల్లో తీవ్ర ఆరోపణలు, గత ప్రభుత్వంపై నిందలు మోపడం చూస్తుంటే తనకు పాలన చేతకాక తన యొక్క అవగాహన రాహిత్యం, అనుభవలేమి, అసమర్ధ అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి శాపంగా మారాయన్నారు. అడవులను పునరుద్ధరిస్తారా లేక జైళ్లకు పోతారా అని ప్రత్యక్షంగా అధికారులను కోర్టు ప్రశ్నించడం చూస్తుంటే ముఖ్యమంత్రి మాటలు పట్టుకుని పోతే కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్లేనన్నారు. కాబట్టి అధికారులు సీఎం తీసుకునే నిర్ణయాలను పూర్తిగా పరిశీలించి ముందుకు పోతే బాగుంటుంది. లేదంటే అభాసుపాలవడమే కాదు, జైళ్లకు పోయే పరిస్థితి వస్తుందన్నారుకంచె గచ్చిబౌలి విషయంలో సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ఇచ్చిన నివేదికలో 400 ఎకరాల కంచె గచ్చిబౌలి " అడవికి సంబంధించిన అన్ని అంశాలు ఉన్నాయని" వెల్లడించడం జరిగింది. అంతేకాదు ఈ 400 ఎకరాలను వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం డీమ్డ్ ఫారెస్ట్ గా ప్రకటించాలని సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ సిఫారసు చేయడాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలి. తన అనాలోచిత, అవగాహన లేని నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర పరువును ఇప్పటికే మంటల్లో కలిపాడు ఈ సీఎం అన్నారు.రాత్రికి రాత్రి డజన్ల సంఖ్యలో బుల్డోజర్లతో 400 ఎకరాల భూమిలో ప్రభుత్వం చేసిన అరాచకత్వాన్ని ప్రజలందరూ కల్లారా చూసారని, బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా మేము ఈ విషయాన్ని తెలియజేస్తే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వీడియోలు అని సీఎం వ్యాఖ్యానించడం చూశాం.కంచె గచ్చిబౌలి విషయంలో పర్యావరణ విధ్వంసమే కాదు, ఆర్థిక లావాదేవీలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పదివేల కోట్ల సమీకరణపై ప్రభుత్వం తమ బినామీ సంస్థలకు, బ్రోకర్లకు 175 కోట్ల రూపాయలను ప్రైవేటు సంస్థలకు ఇచ్చి రుణాలను తీసుకున్నారు అంటే తప్పు చేసినట్లేనన్నారు.ఈ వ్యవహారాన్ని సంబంధించిన నివేదికలో సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ "పొటెన్షియల్ ఫైనాన్షియల్ ఇన్ ప్రాపర్టీ" గా నివేదికలో పొందుపరిచింది. అంతేకాక ఈ మొత్తం వ్యవహారాన్ని స్వతంత్ర సంస్థలతో విచారణ జరిపించాలని సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ అభిప్రాయపడింది. మా పార్టీ ఇచ్చిన నివేదికలో ఏదైతే తెలియజేశామో, పర్యావరణ ప్రేమికులు, హెచ్ యు విద్యార్థులు, ప్రొఫెసర్లు ఇచ్చిన నివేదికలో ఈ విషయాలైతే తెలియ పరిచారో ఆ అంశాలనే సెంట్రల్ ఎంపవర్ కమిటీ కూడా ఇచ్చిన నివేదికను స్వాగతిస్తున్నాం. తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్రని వీడి తమ అరాచకత్వాన్ని మానుకోవాలి. పెద్ద ఆలోచనతో అడవిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. హీరో సల్మాన్ ఖాన్ ఒక జింక ను చంపితేనే సంవత్సరాలపాటు జైల్లో పెట్టారు. మరి కంచె గచ్చిబౌలి అరాచకత్వం విషయంలో ఇన్ని జింకలను చంపిన రేవంత్ రెడ్డిని జైల్లో ఎందుకు పెట్టలేదు. రేవంత్ రెడ్డిపై వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం కేసులు పెట్టాలి.వాల్టా చట్టం, గో వర్మన్ కేసు, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం చర్యలు తీసుకోవాలి, కేసులు పెట్టాలి."ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైసర్" లను తప్పుదోవ పట్టించి జరిపిన ఆర్థిక అవకతవకలపై సీబీఐ, సెబీ, ఆర్బిఐ కి కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు బిజెపి ఎంపీ పాత్ర ఉంది కాబట్టే కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేయడం లేదు. దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేము పారదర్శకంగా ఉన్నాం. కెసిఆర్ గారి నాయకత్వంలో గతంలో అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం వంటి కార్యక్రమాలను చేపట్టి హైదరాబాద్ సిటీని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత మాకున్నది.పర్యావరణాన్ని పెంపొందించుకుంటూ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్లాము కానీ ఈ విధంగా ఎప్పుడూ చేయలేదు. ప్రతి అంశంలో ప్రభుత్వం గత సంవత్సన్నర కాలంగా బట్ట కాల్చి మీదేసి పోతున్నదన్నారు.క్యాబినెట్ మంత్రే ఫైల్ క్లియర్ కావాలంటే "మా మంత్రులు డబ్బులు తీసుకుంటున్నారు" అని చెబుతున్నారు. ముఖ్యమంత్రి అని చెప్పలేదు ఇక. మంత్రుల వ్యాఖ్యలు చూస్తుంటే డబ్బుల కోసమే, మా మంత్రులు పనిచేస్తున్నారని అనడం చూస్తుంటే కంచె గచ్చిబౌలి విషయంలో 175 కోట్లు చేతులు మారడం, ప్రభుత్వం కమిషన్ల కోసం, డబ్బుల కోసమే పనిచేస్తుందనేది మంత్రి స్టేట్మెంట్ను బట్టి అర్థమవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి టిపిఎల్ (తెలంగాణ ప్రీమియర్ లీగ్) మ్యాచ్లు స్టార్ట్ అయ్యాయి. ఇందులో నువ్వెంత ఇస్తావు, నువ్వెంత ఇస్తావు అనే రీతిలో ప్రీమియర్ లీగ్ కొనసాగుతుంది. దిగజారిన, కక్కుర్తి ప్రభుత్వంలో ఉన్నామన్నారు. దీనిని ప్రజలంతా గమనించాలని,. ఇప్పటికైనా సీఎం బుద్ధి తెచ్చుకొని అడవులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తా ఉన్నామన్నారు.ప్రజల పక్షాన పోరాడుతూ కంచె గచ్చిబౌలి భూముల పరిరక్షణకై బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా తప్పకుండా పోరాటం చేస్తామని తెలియజేస్తున్నామన్నారు.

## మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన....నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజకవర్గం : మే:15

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ని, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్



## జిల్లా మైనార్టీ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు కలవు ,

భువనగిరి మే 16 ప్రజా గొంతుక ప్రతినిధి




యాదాద్రి భువనగిరి జిల్లా.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భువనగిరి లో గల మైనారిటీ గురుకుల పాఠశాల అండ్ కళాశాల ఐదో తరగతి నుండి 9వ తరగతి వరకు మరియు ఫస్ట్ ఇయర్ నుండి సెకండ్ ఇయర్ వరకు ముస్లిం మైనారిటీ విద్యార్థుల నుండి స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి వివరాల కొరకు భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ ఎదురుగా ఉన్న కేబీఆర్ కాలేజీలో మైనార్టీ గురుకుల పాఠశాలలో లో సంప్రదించాలని మైనార్టీ గురుకుల పాఠశాల అండ్ కళాశాల ప్రిన్సిపాల్ , ఆర్ ఎల్ సి గంద్ర శ్రీకాంత్ ను సంప్రదించగలరు వివరాలకు సెల్, 7331170858

## చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న టాడ్ ఏరోస్పేస్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం లోని ప్రశాంత్ నగర్ లోని టాడ్ ఏరోస్పేస్ కంపెనీ కార్మికులు వారికీ లేబర్ అధికారులు న్యాయం చెయ్యాలని పారిశ్రమ ప్రాంతం లో బిక్షటన చేస్తూ నిరసన చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన కార్మికుల తరువున మాట్లాడుతూ కార్మికులు టాడ్ ఏరోస్పేస్ కంపెనీ లో దాదాపు గా 12 సం. లుగా పని చేస్తున్న కార్మికులు తమ జీతాలు పెరగాలి, యాజమాన్యం జీతాలు అడిగిన పెంచడం లేదు అని యూనియన్ పెట్టినందుకు కక్ష కట్టి యూనియన్ లో ప్రధాన బాధ్యత లు ఉన్న వ్యక్తులను వేరే రాష్ట్ర నికి బాధిలి చేస్తాం అని యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తుంది. వారికీ మద్దతుగా ఉన్న 2వ్యక్తులను కూడా ఉద్యోగం లోకి రావొద్దు అంటూ యాజమాన్యం మొండిగా వ్యవరిస్తుంది టాడ్ ఏరోస్పేస్ కంపెనీ పై లేబర్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కార్మికులకు న్యాయం చేయ్యాలని లేబర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో కార్మికులు యూనియన్ ప్రధాన కార్యదర్శి కుమార్, గణేష్, రహీమ్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ వివాహానికి కానుక అందజేసిన శివకుమార్...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన పట్నం శెట్టి కుమారస్వామి రేణుక కూతురు భార్గవి సోమరాజు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ .ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడ్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా కొప్పరపు సిద్ధారెడ్డి, ఉమ్మంతల మల్లారెడ్డి, తేలు శ్రీనివాస్, దశరథ , ఏంటే ప్రభాకర్ ,పట్నం శెట్టి భద్రయ్య, ఏసునుల రమేష్, పట్నం శెట్టి సిద్ధిరాజు ,తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 16 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం, ఉండవెల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయుడు హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల పెళ్లి కానుకగా ప్రభుత్వం లక్ష 116 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన కళ్యాణ లక్ష్మి %ఔ% షాదిముబారక్ %ఔ% సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలంపూర్, ఐజ,ఉండవెల్లి,ఇటిక్యాల,మానవపాడు,వడ్డేపల్లి,రాజోలి, ఎర్రవల్లి, మండలాలకు చెందిన "70 మంది లబ్ధిదారులకు 70లక్షల 8వేల 120రూపాయలు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్" %ఔ% సీఎంఆర్ఎఫ్ 102 మంది లబ్ధిదారులకు 25 లక్షల 88వేల 500రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దారులు రెవెన్యూ సిబ్బంది,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# డెంగ్యూ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి తిరుగు పుల్లారావు
డా పృథ్విరాజ్ నాయక్ సీ హెచ్ ఓ వెంకటేశ్వర్లు...



మధిర మండలం పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డా పృథ్వి రాజ్ నాయక్ ఫీల్డ్ లెవెల్ పారా మెడికల్ పర్యవేక్షణ అధికారి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయ్ జిల్లా జాతీయ కీటకజనిత వ్యాధి నిర్మూలన కార్యక్రమం (డి ఎల్ ఓ )డా వెంకటరమణల ఆదేశాల మేరకు పీ హెచ్ సీ లో పీ హెచ్ సీ హెడ్ క్వార్టర్ సిబ్బంది పారా మెడికల్ సిబ్బంది సంయుక్తంగా హాజరైన కొంతమంది గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సర%ణీ% డెంగీ వ్యాధి ప్రబలకుండా ప్రత్యేక వైద్య బృందాలు నియమించి పారా మెడికల్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమం నిరంతర%ణీ%గా కొనసాగిస్తున్నట్లు వారు తెలియజేసినారు. దోమలు పుట్టకుండా కుట్ట కుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని డెంగీ వ్యాధిపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమం లో పీ హెచ్ సీ ఆరోగ్య సిబ్బంది డా దివ్య శృతి హెల్త్ సూపర్ వైజర్ లు ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# దైవభక్తితో గుడికి సామగ్రి అందచేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కేసిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి మన ఊరు మన గుడి అంటూ,దైవ భక్తి చాటుకోవడం జరిగింది.గుడి లో జరిగే అన్నదాన కార్యక్రమం కోసం టెంట్ హౌస్ సామాగ్రి ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప మాల భక్తులు ఇమ్మడి జితేందర్ రెడ్డి కి ఆ ఆంజనేయస్వామి కృపా కటాక్షం ఎప్పటికీ ఉంటుందని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కపర్తి హరిప్రసాద్, చల్ల అనిల్, మరియు ఆలయ కమిటీ సభ్యులు,యాసరేని శ్రీనివాస్,నీల బాపిరాజు, దామెర నాగరాజు, బల్లే శంకరయ్య, కందరపు రాజమౌళి,నల్లా అంజిరెడ్డి,జక్కుల నవీన్, వద్దుల అంబాదాసు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్లూమ్ టెక్నాలజీలో మూడేళ్ల కోర్స్.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 16 (ప్రజా గొంతుక):



కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో మూడేళ్ల డిప్లమో ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్స్ ప్రవేశాలకు చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని జివేశ్వర నిలయంలో ఏర్పాటు చేయడమైనది .ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి టీ.ఎస్. సి .ఓ. రతన్ కుమార్ హైదరాబాద్ హాజరయ్యారు. అధికారి మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో కోర్స్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 60% సీట్లు తెలంగాణ రాష్ట్రంలో చదివే విద్యార్థులకు కేటాయించారని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు మూడు సంవత్సరాలు కోర్స్, ఇంటర్ పాసైన విద్యార్థులు అయితే రెండు సంవత్సరాలు కోర్స్ ఉంటుందని అన్నారు. డిప్లమా అండ్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ %ఔ.ఎ.ఎ.%. కోర్సు చేయడానికి సంవత్సరానికి ఫీజు 6000 ఉంటుందని, ఈ కోర్స్ మొత్తం మూడు సంవత్సరాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నెలవారిగా 2500 రూపాయలు ప్రతినెల స్టైఫండ్ అందిస్తుందని, మరియు కేంద్ర ప్రభుత్వం ఎన్. హెచ్. డి .సి. పథకం కింద నెలకు 5000 రూపాయలు అదనపు స్టైఫండ్ ఇస్తుందని, అలాగే ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫాం ఉచితంగా అందించబడతాయని అన్నారు. అర్హత గల విద్యార్థి, విద్యార్థినులు ఈనెల 25 వరకు ఆఖరి ఉన్నందున మీ దరఖాస్తులు అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్ టెక్స్టైల్స్ గద్వాల వారికి ఇవ్వగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, డిఎో సుధారాణి, ఏ డి ఓ ప్రియాంక, ఏ డి ఓ ఉపేందర్, క్లస్టర్ సి.డి.ఈ. మహేష్, చేనేత మాజీ ఆప్కో డైరెక్టర్ గట్టు వీరన్న, రాజోలి, ఐజ, గొర్లఖాన్దొడ్డి, మల్లంపల్లి ,గట్టు, పెద్దాన్పూర్ గ్రామాల చేనేత సంఘం నాయకులు, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లొ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు మురళీకృష్ణ ప్రియాంక పెద్ద కుమారుడు చిరంజీవి చంద నితేష్ ( బెన్నీ ) పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండు స్వీట్లు మహోన్నతమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు బెన్నీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మధిర రెస్క్యూ టీ%ణీ ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

# దళిత బహుజన ఉద్యమ శిల్పి వీరన్నకు ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మారోజు వీరన్నను స్మరించుకున్న ఖమ్మం జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ సామాజిక తెలంగాణకు మార్గదర్శకుడు వీరన్న వర్ధంతి సభలో నేతల భావోద్వేగం ప్రజా ఉద్యమాలు సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అర్పించిన విప్లవ నేత మారోజు వీరన్న 26వ వర్ధంతిని పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలో ఘనంగా నివాళి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు కార్యకర్తలు విద్యార్థి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా ఖమ్మం జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు పెద్దపోలు కోటేశ్వరరావు గౌడ్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారోజు వీరన్న ఒక ప్రముఖ సామాజిక రాజకీయ ఉద్యమకారుడు విద్యార్థి నాయకుడు దళిత బహుజన హక్కుల కోసం పోరాడిన విప్లవకారుడు వీరన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భూ భౌతిక శాస్త్రంలో ఎమ్మెస్సీ పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే ఆయన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డిఎస్ యు) రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు నడిపారు. ఆయన మంచి వక్తగా గాయకుడిగా కూడా గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన దళిత, బహుజన ఆదివాసీ మహిళా హక్కుల కోసం ఐక్య పోరాటాలు నిర్వహించారు 1997లో తెలంగాణ మహాసభను స్థాపించి భౌగోళిక తెలంగాణ కంటే సామాజిక తెలంగాణ కోసం ఉద్యమాన్ని ప్రారంభించారని అణగారిన కులాలను ఐక్యం చేయడానికి మహాజన ఫ్రంట్ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 1999 మే 16న కరీంనగర్ జిల్లా నర్సింగాపూర్లో మామిడితోట వద్ద జరిగిన ఎన్కౌంటర్లో వీరన్న మరణం రాజకీయ హత్యగా అభిప్రాయపడుతూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిమీద ఉందని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మల్లన్న టీమ్ ఇంచార్జ్ చీమలదారి విశ్వనాధం గౌడ్ రూరల్ ఇంచార్జ్ దరిపల్లి మహేష్, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండేటి శ్రీను మామిదాల వెంకటేష్ శ్రీపురం బొందయ్య బాపట్ల శ్రీను బట్టు మహేష్ మసికోటి తదితరులు పాల్గొన్నారు.



# వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన..


– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 16 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తిర్వాల్ చెరువు గ్రామానికి చెందిన కర్ణకర్ దంపతులు కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, చిన్నపాడు ఆంజనే యులు,పటేల్ శ్రీనివాసులు, పాతపాలెం ఆనంద్ గౌడ్,అయ్యప్ప, ఓబులోనిపల్లి పరుశరాముడు, రంగస్వామి గౌడ్, జంగిలప్ప,గోపాల్ లు తదితరులు ఉన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన...

బిజోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 16 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లాఅలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని తూంకుంట గ్రామానికి చెందిన దేవన్న తమ్ముడు కుమార్తె శ్రీ పౌలు గారి కూతురు ( సీమోను వెడ్స్ మంజుల (నయోమి ) ల వివాహ వేడుకకు ఉత్తనూరు గ్రామంలోని చర్చి నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.బి ఈ కార్యక్రమంలో ఇలియాజర్ గారు, యోబు గారు ,రాముడు గారు, దగ్గుపాటి తిరుమల్ గారు,పురుషోత్తం గారు, లక్ష్మన్న గారు , విజయ్ గారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ యాకోబు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే16( ప్రజా గొంతుక ):


జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల మాజీ సర్పంచ్ యాకోబు అనారోగ్యంతో స్రవంతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యాకోబు ని పరామర్శించిన నాగర్ దొడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ సవరన ,మాజీ ఎంపిటిసి మహేష్, సర్పంచ్ యాకోబు ని పరామర్శించి ఆరోగ్యయోగక్షేమాలు అడిగి తెలుసుకొని మరుగైన వైద్య%శీ% చేయించుకోమన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని..

–జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 16 (ప్రజా గొంతుక ):




శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాలు పడే అవకాశమున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం తేమ శాతం 17% కు చేరగానే సంచుల్లో నింపి, లారీలలో వెంటనే లోడ్ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాలవారీగా గన్ని బ్యాగులు, లారీల అవసరాన్ని ముందుగా పౌరసరఫరాల జిల్లా మేనేజర్‌కు తెలియజేసి, సమర్థవంతమైన ప్రణాళికతో సరఫరా జరిగేలా చూడాలన్నారు. కోనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం మోతాదుతో పాటు జారీ చేసిన టోకెన్ల వివరాలను వ్యవసాయ విస్తరణాధికారుల నుండి సేకరించి, తేమ శాతం వచ్చిన వెంటనే టోకెన్లు జారీ చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు.గన్ని బ్యాగులు, లారీల కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఆదేశించారు.రైస్ మిల్లుల వద్ద ధాన్యం ధాన్యం తరలింపులో జాప్యం జరుగకుండా వాహనాలను వెంటనే తరలించాలని సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను సమకూర్చాలని రవాణా అధికారిని ఆదేశించారు. ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్ లో డాటా ఎంట్రీని వెంటనే పూర్తి చేసి, రైతులకు తక్షణమే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేసి, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ నర్సింహులు, మండల వ్యవసాయాధికారులు, ఏపియం లు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ...

చాకల్ పల్లి మాజి సర్పంచ్ రాములమ్మ శేఖర్ ప్రజాగొంతుక,చౌడాపూర్:



పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాల్లోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సకాలంలో అందుతున్నాయని చాకల్ పల్లి మాజి సర్పంచ్ రాములమ్మ శేఖర్ అన్నారు.చాకలి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామానికి చెందిన లబ్ధిదారులు చెంచు మంగమ్మ కు రూ.17500 సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.చెక్కులు తీసుకున్న లబ్ది దారులు మాట్లాడుతూ వైద్య సహాయం కొరకు సీఎంఆర్ఎఫ్ నుంచి నిధులు తమకు అందేలా కృషి చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ది దారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆనారోగ్యంతో బాధపడే బాధితులు వెంటనే సీఎం సహాయనిధికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అన్నారు.పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గోన్య నాయక్,తిరుమల రాములు,శేరి కేశవులు,పెద్దబావి విజయ్,గొడుగు బలరాజ్,అనిల్,శేరీ చెన్నయ్య,బోల్ల కేశవులు,బొక్క,నర్సిములు,చెంచు మసయ్య,పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 న పెద్ద ధన్వాడ గ్రామంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలేల విగ్రహావిష్కరణ...

ప్రతి ఒకరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే16( ప్రజా గొంతుక ):

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అయిజ మండల కేంద్రంలో కార్యక్రమం గోడపత్రికలు ఆవిష్కరణ, పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపుఅయిజ మండల కేంద్రంలోని ప్రపంచం మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో రాజోలి మండలం, పెద్ద దన్వాడ గ్రామంలో ఈనెల 20వ తారీఖు న మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలేల విగ్రహ ఆవిష్కరణ గోడపత్రికలు ఘనంగా విడుదల చేశారు,భారతదేశానికి దిక్సూచి భారత రాజ్యాంగం నిర్మాత ప్రతి మనిషి కీ సమాన అవకాశాలు ఇచ్చిన బాబాసా హెబ్ అంబేద్కర్ విగ్రహం ఈ దేశానికి అన్ని వర్గాలకు విద్యను అందించిన టువంటి జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమనికి జిల్లాలో పెద్ద ఎత్తున తరలి వచ్చి మహనీయులను స్మరించుకొని జయప్రదం చేయాలనీ అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట రాములు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్, సంఘం నుండి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద ధన్వాడ గ్రామ కార్యక్రమ ఆహ్వానితులు నాయకులు నల్లబోతుల కరుణాకర్,సీనియర్ నాయకులు దండోరా ఆంజనేయు లు,నాయకులు బి ఆర్ ఎస్ వి కురవ పల్లయ్య, బుడగ జంగాల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మారెప్ప,లోక రాజు, గట్టు మండల అధ్యక్షులు మోజెష్, నాయకులు బల్గర ప్రతాప్, బిసన్న, అనిల్, రాజు, శికామని,డా, రాజు, శాస్త్రి వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గొర్రె పొట్టేళ్ల పందెం పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

అంకమ్మ మహా లక్ష్మమ్మ తల్లి జాతర సందర్భంగా చిలుకూరు శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొర్రె పొట్టేళ్ల పందెం పోటీలను మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూర%శీ% శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు చిలుకూరు గ్రామ వాస్తవ్యులు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీసంధ్య యాదవ సంఘం నాయకులు బండారు ఏడుకొండలు ఇమ్మడి సాంబయ్య జానపాటి శ్రీనివాసరావు లు ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో ఏర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్ సీనియర్ జిల్లా యాదవ సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు నన్నే బోయిన గంగరాజు కాంగ్రెస్ నాయకులు అనుమోలు కృష్ణారావు తలపురెడ్డి నాగిరెడ్డి మైనార్టీ అధ్యక్షులు షేక్ జాన్ బాషా యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ చేపల మడుగు జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని...

-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 16 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ శుక్రవారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన%% ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదోడికి అండగా సీఎంరిలీఫ్ ఫండ్: మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

40మందికి చెక్కులను అందజేసిన కిచ్చెన్న

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ ఇచ్చామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో 40మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కేఎల్ఆర్ అందజేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు.ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరము సీఎం రిలీఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ పెట్టి సీఎంఆర్ఎఫ్ లను పార్టీలకు అతీతంగా మానవతాదృక్పథంతో అందరికీ అందేలా చేస్తున్నామని కిచ్చెన్న అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రోగులు, బంధువులు పాల్గొన్నారు. ఉచితంగా సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ నేతకు కృతజ్ఞతలు తెలిపారు.





# క్రీడాకారులకు అండగా నిలుస్తా

కే ఏస్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మ రెడ్డి శరత్ కుమార్ రెడ్డి

ప్రజాగొంతుక:వికారాబాద్ జిల్లా

పరిగి నియోజకవర్గ కేంద్రంలో న్యూ బ్రిలియంట్ హై స్కూల్ ఆవరణలో16వ రోజు కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని సందర్శించి క్రీడా కారుల బాగోగులను తెలుసుకొని అత్యవసరాల నిమిత్తం ఖర్చుల కోసం 20,000 రూపాయలను సమ్మర్ క్యాంప్ అసోసియేషన్ పరిగి కమిటీ సభ్యులు జరుప్ల శ్రీను నాయక్ మరియు విస్లావత్ రమేష్ నాయక్ లకు నగదు ను అందజేసిన కే ఏస్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మ రెడ్డి శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని,క్రీడాకారులందరూ నైతిక విలువలతో కలిగి ఉండాలి.మీపై ఉంచుకున్న మీ తల్లీ దండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని అన్నారు.మీకు ఎలాంటి సమస్య వచ్చిన నాకు తెలియపరచాలని వచ్చే సంవత్సరం నుండి క్రీడాకారులకు మ్యాట్ పైనే ఆటలు ప్రాక్టీస్ చేసుకోవాలని క్రీడాకారులకు ఉద్దేశించి అన్నారు.ఈ మ్యాట్ ని తనే స్వయంగా ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జరుపల శ్రీను నాయక్, విస్లావత్ రమేష్ నాయక్,శ్రవణ్ ముదిరాజ్,శివకుమార్,రిషి, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో బీసీలు జనాభాలో మిన్న అధికారంలోఅవకాశాలలో సున్నా.

ముకుంద నాగేశ్వర్ టిజేఏసీ-చైర్మన్, వికారాబాద్ జిల్లా

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్



వికారాబాద్ జిల్లాలో బీసీలు ఇప్పటికైనా సోయిలోకి రండి లేకపోతే భవిష్యత్ తరాలు అంతరించి పోవడమే కాక క్షమించవు మాటల్లోనే జై భారత రాజ్యాంగం, సామాజిక న్యాయం అంటున్న రాజకీయ పార్టీలు చేతల్లో చూపకపోవడం బాధాకరంజనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలన్న భారత రాజ్యాంగ మూల సత్యాన్ని మరిచిన రాజకీయ పార్టీలువికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలలో కనిపించని బీసీ నాయకత్వంలిఅన్ని పార్టీలలో పెట్టుబడిదారీ కులాల బానిసత్వంలో బీసీ నాయకత్వంగెలిచినా ఓడిన పార్టీలు మారి పదవులలో ఉంటూ అధికారాన్ని కాపాడుకుంటున్న పెట్టుబడిదారీ సామాజిక వర్గం నేతలులిపార్టీలు మారినా, పార్టీ జెండాలే మోస్తూ, గుండుగుత్తగా ఓట్లు వేయిస్తూ అధికారాన్ని పెట్టుబడిదారులకు అప్పగిస్తూ బీసీలను బానిసత్వంలోకి నెట్టేస్తున్న బానిస బీసీ రాజకీయ బానిస నేతలు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రిజర్వుడ్ స్థానంలో గెలిచిన సభ్యులు తప్ప మిగిలిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అందరూ ఒకే ఒక సామాజిక వర్గం అభ్యర్థులే.వికారాబాద్ జిల్లాలో తమ ఓట్లు తాము వేసుకుంటే వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు అన్ని జనరల్ స్థానాలు గెలిచే సత్తా ఉన్న 60 శాతం జనాభా ఉన్న బీసీలకు అన్ని పార్టీలలో జిల్లాలో కనీసం దక్కని రాజకీయ ప్రాతినిధ్యజిల్లాలో వలస వచ్చిన నేతలకే పార్టీలలో అధిక ప్రాధాన్యం పార్టీ పదవులు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు కట్టబెడుతూ స్థానిక నాయకత్వాన్ని కనీసం పట్టించుకోని ప్రధాన రాజకీయ పార్టీలులిఅచ్చంపేట, చేవెళ్ల శాసనసభ నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వుడు కావడంతో కొడంగల్ కు వలస వచ్చిన రేవంత్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డిలిచేవెళ్ల ఎమ్మెల్యే స్థానం రిజర్వుడు కావడంతో దశబ్దాలుగా తాండూరులో కొనసాగుతున్న పట్నం మహేందర్ రెడ్డిలిగత రెండు శాసనసభ ఎన్నికలలో ఒక ప్రధాన రాజకీయ పార్టీ నుండి తాండూరులో ఎమ్మెల్యే స్థానం బీసీ నేత నిరాకరిస్తే తిరిగి బీసీ నేతలలో ఒకరికి కేటాయిచాల్సింది పోయి గతంలో రోహిత్ రెడ్డికి ప్రస్తుతం జిల్లా డీసీసీబి చైర్మన్గా కొనసాగి పరిగి నుంచి వలస వెళ్లిన మనోహర్ రెడ్డికి కేటాయించడం అనేది రాజకీయ పార్టీల పెట్టుబడి దారి కుల ఆధిపత్య స్వభావానికి నిదర్శనంజిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూడా రెండుసార్లు గత ఉమ్మడి రంగారెడ్డి మరియు వికారాబాద్ జిల్లాలో కూడా రెండు పర్యాయములు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించడం అత్యధిక జనాభా ఉన్న బీసీలను విస్మరించడమే అవుతుంది జిల్లాలో 22 పిఏసిఎస్ చైర్మన్ లలో 21 మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఉండటం, రాజకీయ పార్టీల కుల ఆధిపత్యం మరియు బీసీల అణచివేతకు నిదర్శనంగతంలో మండల స్థాయి పదవులలో పరిగిలో ఐదు జడ్పిటిసి లలో ఒక రిజర్వుడు స్థానం పోను మిగిలిన నాలుగు స్థానాలు, ఎంపీపీ లలో ఒక రిజర్వుడు స్థానం పోను నాలుగింటిలో ఒక్కటి మాత్రమే బీసీలకు కేటాయించటం బీసీలపై అణిచివేతకు నిదర్శనం,రాజ్యాధికారానికి రాని జాతులు అంతరించిపోతాయి కావున రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కనిపించట్లేదు కాబట్టి బీసీలు ఓటు చైతన్యంతో రాజ్యాధికార అడుగులు వేయాలని కోరుతున్నాము అని అన్నారు.

# ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిన్నారం శివాలయం కమిటీ మరియు జిన్నారం గ్రామస్తులు

ప్రజా గొంతుక న్యూస్ మే 16

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో గత నెలలో జరిగినటువంటి సంఘటనలో అరెస్టులకు గురి కాబడిన హిందూ బంధువులకు మరియు వారి కుటుంబ సభ్యులకు అరెస్టులు జరిగినప్పుడు వారి ఇంటింటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించేటప్పుడు అందరికి అండగా వుంటా అని మాట ఇచ్చిన విధంగా అరెస్ట్ అయిన ప్రతి ఒక్కరిని బెయిల్ పై తీసుకువస్తాను అన్న మాటకు కట్టుబడి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి అరెస్ట్ అయిన 30 మంది బేలు మంజూరుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్టు జిన్నారం శివాలయ కమిటీ మరియు జిన్నారం గ్రామస్తులు మరియు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అన్నారు మరియు ఎమ్మెల్సీ అందరూ ధన్యవాదములు తెలిపారు



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 16:




మెదక్ జిల్లా. శివంపేట మండలం,దొంతి గ్రామంలో గురువారం రోజు చనిపోయినటువంటి బుద్ధుల లక్ష్మి అకస్మాత్తుగా చనిపోయినందుకు వారి కుమారుడైనటువంటి బుద్ధుల శ్యామ్ కు బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ అయినటువంటి శ్రీ చిగుళ్ళపల్లి శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో 2000 రూపాయల నగదు మరియు 3000 వేల రూపాయల నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది అదేవిధంగా శ్రీ మహమ్మద్ లాయక్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ 25 కిలోల బియ్యం మరియు మాజీ ఎంపీటీసీ అయినటువంటి కోదాస్ కుమార్ 25 కిలోల బియ్యం వారికి ఇవ్వడం జరిగింది ఇందులో దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,వైస్ ప్రెసిడెంట్ శ్రీ మహమ్మద్ లాయక్ ,గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీ కోదాస్ సత్యనారాయణ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కోదాస్ స్వామి,గంగం నరేందర్,బ్యాగరి ముత్యాలు,గుర్రం శ్రీకాంత్ రెడ్డి,కొత్త శ్రీనివాస్,బొడ్డు సుధాకర్,యూత్ ప్రెసిడెంట్ మంగలి రమేష్,మహమ్మద్ కైఫ్,ఉప్పరి శ్రీనివాస్,చిన్నగారి మల్లేష్,చాకలి దశరథ్,తుడుము రాములు,కోదాస్ రాజు, సోమగారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరైన సబితా ఇంద్రారెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లాలో పలు వివాహ శుభకార్యములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి . మహేశ్వరం నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు బంటు రమేష్ ముదిరాజ్ నూతనగృ హప్రవేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సత్యనారాయణ స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు



# ఖబర్దార్ దేప భాస్కర్ రెడ్డి మరొక్కసారి చౌకబారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం

పదే పదే రాజీనామా చేయి అని సబితా ఇంద్రారెడ్డిని అడగటం ఆస్యస్పదంగా ఉంది నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చూసి మూడుసార్లు ఎమ్మెల్యేను చేశారు.... మిమ్మల్ని మూడో స్థానంలో ఉంచారు

మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



అభివృద్ధి ప్రదాత సబితా ఇంద్రారెడ్డి మంచి చేస్తారనే ఉద్దేశంతో ప్రజలు దీవించి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపంచారు...మిమ్మల్ని 3 వ స్దానంలో ఉంచారు.. అవగాహన లేకుండా మాట్లాడిన దేప.భాస్కర్ రెడ్డి వ్యాఖ్యలు ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల.అరవింద్ శర్మ మాట్లాడుతూ :- నిన్న జల్పల్లి మున్సిపాలిటీ ప్రెస్ మీట్ లో అవగాహన లోపంతో మాట్లాడి అభాసు పాలైన దేప భాస్కర్ రెడ్డి మీ స్థాయి మించి మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులందర్నీ కూడా ప్రశ్నిస్తా ఉన్నాం.. జల్పల్లి మున్సిపాలిటీతోపాటు మహేశ్వరం నియోజకవర్గంలో 2 వేల 600 కోట్ల నిధులతో మహేశ్వరము నియోజకవర్గము రూపురేఖలు మార్చిన ఘనత సబితా ఇంద్రారెడ్డి కే దక్కుతుంది.. గతంలో చేసిన అభివృద్ధి కరపత్రాలు ద్వారా తెలియజేశాము మీ దగ్గర లేకపోతే మరలా పంపిస్తాను కరపత్రము.. చూసి తెలుసుకొని మాట్లాడు.. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల గురించి ప్రత్యేకంగా మాట్లాడావు, ఆ పథకం తీసుకొచ్చింది బిఆర్ఎస్ పార్టీ, 380 చెక్కులకే పెద్ద గొప్పగా మాట్లాడావు, అదే వేదికలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1600 చెక్కులు ఒకేరోజు పంచడం జరిగింది కావాలంటే బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఆర్టిఐ యాక్ట్ ద్వారా తెలుసుకో.. పదేపదే రాజీనామా చేయి రాజీనామా చెయ్ అని సబితా ఇంద్రారెడ్డి ని అడగటం హాస్యాస్పదంగా ఉన్నదని...ఇదే విషయం మీరు రేవంత్ రెడ్డికి చెప్పు ఆయనను రాజీనామా చేయించ గలరా అని...ఘాటుగా వ్యాఖ్యానించారు... మరియు ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మంత్రిగా చేశారు ఏం అభివృద్ధి చేశారు అని అడిగాడు,.. బరాబర్ సబితమ్మ ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నో పర్యాయాలు మినిస్టర్,.. నువ్వేంది నువ్వు ఏ అర్హత ఉండి మాట్లాడుతున్నావ్ అది చెప్పు ముందు..జల్పల్లో ఎంటర్ అయ్యేటప్పుడు కమాన్ నుంచి మొదలుకొని నువ్వు ప్రెస్ మీట్ పెట్టిన ఆఫీసు వరకు నీ కారు బ్రేక్ లేకుండా గేరు మార్చకుండా వచ్చిందంటే అది సబితమ్మ చేసిన అభివృద్ధి కదా...రాత్రిపూట మిరమీట్లు కొలిపే కాంతులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన ఘనత సబితమ్మది కదా.. నీ స్థాయి మాకు తెలుసు నువ్వు స్థాయి మరిచి సబితా ఇంద్రారెడ్డి మీద అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు తగిన గుణపాఠం చెప్తాం బిడ్డా..పాలన చేతగాని మీరు 6 గ్యారంటీలు 420 అలివి గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు తప్ప,గత ప్రభుత్వం మీద సబితా ఇంద్రారెడ్డి మీద ఆరోపణలు చేయడం మీ మూర?త్వానికి నిదర్శనము..ఖబడ్దార్ దేపా భాస్కర్ రెడ్డి మరొకసారి చౌకబారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం.. అని హెచ్చరించారు.కార్యక్రమంలో మహేశ్వరం మండల పిఏసిఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే పాండు యాదవ్, మహేశ్వరం మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగపాటి నవీన్, మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మహేశ్వరం మండల పిఏసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణ యాదవ్, కటికల మహేందర్, మిద్దింటి సిద్దులు, గాజుల శ్రీశైలం, ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మదన్ రెడ్డికి శ్రీ గురు పీఠం ఆహ్వాన పత్రిక అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 16:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ గురు పీఠం ప్రారంభ మహోత్సవానికి నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య సమాచారం తెలుసుకొని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఫౌండర్ చైర్మన్ గా జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్, సేవాసభ్యులు వజ్జ హనుమంత్, మరియు సాయి కిరణ్ న్యాయవాదులు మరియు శ్రీ రాజేందర్ రెడ్డి, తదితరులు కలిసి జూన్ 5వ తారీఖున జరిగే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమానికి రావలసిందిగా సాదరంగా ఆహ్వానించడం అయినది. గురుపీఠం ప్రారంభోత్సవానికి తప్పకుండా కుటుంబ సమేతంగా విచ్చేస్తామని తెలిపారు.

## జిన్నారంలోని దాన్యం కొనుగోలులో అవకతవకలు గుట్టురట్టు అయ్యాయి కేంద్రంలో ఐకెపి ఏపీఎం అలాగే ఇంచార్జ్ అలాగే అక్కడ పంచనామ సిబ్బందిపై కేసు నమోదు చేశారు

ప్రజా గొంతుక న్యూస్ మే 16



జిన్నారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు గుట్టురట్టు అయ్యాయి క్వింటాల్ ధాన్యం వెనకాల నాలుగు 4.కేజీల దండ కొడుతున్నారు ఐకిపీ సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తంతు బయటపడింది రైతుల ఫిర్యాదు తోటి జిల్లా తూనీకల శాఖ అధికారి అనిల్ కుమార్ తనిఖీ చేపట్టగా ఎలక్ట్రానిక్ కాంటాలో 800 గ్రాముల బరువు తక్కువ ఉందని విషయం వెలుగులోకి వచ్చింది పంచనామ నిర్వహించిన అదికారి తూకం విషయంలో అవినీతికి పాల్పడ్డ ఐకేపీ ఏపిఎం అలాగే ఇన్చార్జ్ అలాగే అక్కడ పనిచేస్తున్న సిబ్బందిపై కేసు నమోదు చేశామ్మన్నారు ఈవిషయంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలియజేశారు చాలాకాలంగా కాంట విషయంలో మోసం జరుగుతుంది 40 కిలోల సంచి వెనకాల తరుగు విషయంలో 2 కిలోల 500 గ్రాములు తీస్తున్నారు అంటే ఒక క్వింటాలుకు 6 కిలోల 500 గ్రాముల ధాన్యం తరుగు అనే పేరుతో తీసుకుంటున్నారని కాంటలో ఐకెపి సిబ్బంది పన్నాగం పన్నిన లోపంతో క్వింటాలకు 4 కేజీల చొప్పున అంటే మొత్తం ఒక క్వింటాలు వెనకాల 10 కేజీల 500 గ్రాములు రైతులను మోసం చేస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా మోసపోతున్నారు అంటే ఒక రైతు ఒక 50 క్వింటాళ్ల ధాన్యం పండిస్తే 5 క్వింటాల 25 కిలోలు రైతు మోసపోతున్నాడు అంటే సుమారు 12 వేల వరకు నష్టం జరుగుతుందని రైతులు అన్నారు దీంతో అక్కడ తూకం వేస్తున్న ఐకెపి సిబ్బంది పెద్ద మొత్తంలో అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని గత పది సంవత్సరాలు నుండి ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతుంది అప్పటినుండి ఇప్పటివరకు రైతులు ఎంత నష్టపోయారో అధికారులు విచారణ చేపట్టి నష్టపోయిన ధాన్యం డబ్బులు ఇప్పించాలని మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్ అన్నారు అలాగే జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ తనిఖీ చేయగా ఐకెపి సిబ్బంది లోపాలు తెలుసుకొని ఏపీఎం నరేందర్ కు సి సి లత కు శోకజ్ నోటీసులు జారీ చేస్తామని జిల్లా పి డి జ్యోతి ఆదేశాలు జారీ చేశారు కార్యక్రమంలో పుట్టి భాస్కర్ దుర్గయ్య స్వామి అరవింద్ రెడ్డి నరసింహారెడ్డి శైలేందర్ శ్రీశైలం యాదగిరి ఆంజనేయులు తదితరులు రైతులు ఉన్నారు

## జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులాచెట్లనుతొలగించినఎస్సై

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 16 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మందారి పేట నుండి గట్ల కానిపర్తి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు శుక్రవారం ఎస్సై జక్కుల పరమేశ్వర్ జెసిబి సహాయంతో చెట్ల పొదలను కొమ్మలను తొలగించారు ఈ సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ మాట్లాడుతూ రోడ్డు ఇరువైపులా ఎక్కువగా చెట్లు పెరగడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా తొలగించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రయాణికులు ఎస్సై పనితీరును పలువురు ప్రశంసిస్తున్నారు.






## నవభారత్ నిర్మాణంలో భాగంగా అక్షరాస్యతఅభివృద్ధి కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 16:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము 2022 నుండి 2027 వరకు ఉల్లాస్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుంది.యుఎల్ఎల్ఏఎస్ అనగా అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ సొసైటీ) పై మండల కేంద్రమైన శివంపేటలోని బిఏఓ,సీసీ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సీఆర్పీఎస్ ఏపీఎం మండల విద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశము ఏర్పాట చేయడం జరిగింది.ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశం 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య నిరక్షరాశులను గుర్తించి వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దడమే యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం దీనికి సంబంధించిన విధి విధానాలు విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ వారికి తెలియజేయడం జరిగింది.గుర్తించిన నిరక్షరాశులను వెంటనే ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయవలసిందిగా ఎంఈఓ బుచ్చా నాయక్ తెలియజేశారు.

## బడిబాట కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 16:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా చేపట్టే బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లుట్ల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చదువుపై అవగాహన కల్పించి, నేటి ఆధునిక సమాజంలో చదువు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య నాయక్ తెలిపారు. చదువు మధ్యలో ఆపేసి పొలం పనికి వెళ్లే విద్యార్థులు ఉన్న వారిని బడిలో చేర్పించాలని తనతోపాటు ఇంటింటికి తిరిగి కౌన్సిలింగ్ చేసినటువంటి ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది.





# ఎమ్మెల్సీ అంజి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు

## తెలిపిన జిన్నారం శివాలయం కమిటీ,జిన్నారం గ్రామస్తులు

ప్రజా గొంతుక న్యూస్ మే 16సంగారెడ్డి

జిల్లా జిన్నారం మండల కేంద్రంలో గత నెలలో జరిగినటువంటి సంఘటనలో అరెస్టులకు గురి కాబడిన హిందూ బంధువులకు మరియు వారి కుటుంబ సభ్యులకు అరెస్టులు జరిగినప్పుడు వారి ఇంటింటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించేటప్పుడు అందరికి అండగా వుంటా అని మాట ఇచ్చిన విధంగా అరెస్ట్ అయిన ప్రతి ఒక్కరిని బెయిల్ పై తీసుకువస్తాను అన్న మాటకు కట్టుబడి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి అరెస్ట్ అయిన 30 మంది బేలు మంజూరుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్టు జిన్నారం శివాలయ కమిటీ మరియు జిన్నారం గ్రామస్తులు మరియు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అన్నారు మరియు ఎమ్మెల్సీ అందరూ ధన్యవాదములు తెలిపారు

# కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతి.

హాజరైన బీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండారి గంగాధర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 16:




వందల సంవత్సరాలుగా పీడనకు గురైన తెలంగాణ విముక్తి కోసం ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణ మహాసభ ను ఏర్పాటు చేసి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారభించడమే కాకుండా ఏక కాలంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం దేశంలోనే అత్యున్నత, ఆదర్శవంతమైన పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపింది.మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్ చూపిన సిద్ధాంత మార్గములో సామాజిక న్యాయం, బహుజన రాజ్యం కోసం దేశంలోనే వినూత్నంగా ఉద్యమాన్ని ప్రారంభించిన కా. మారోజు వీరన్న ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాల్సిన అవసరముంది. జగదిరిగుట్టలో వీరన్న 26 వ వర్ధంతి పురస్కరించుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, సమాజం చేయి చేయి కలిపి రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరముంది. సామాజిక న్యాయం, బహుజన రాజ్యం అనే నినాదంతో తెలంగాణలో ఉధృతంగా కొనసాగుతున్న ఉద్యమాన్ని వీరన్న స్ఫూర్తితో, వీరన్న సిద్ధాంతంతో మరింత శాస్త్రీయంగా ముందుకు తీసుకపోవాల్సిన అవసరముంది.ఆ అమరవీరుని కీ ఘన నివాళు లు అర్పించిన హిందూ బిసి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఆజాద్ పటేల్,జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,రాష్ట్ర అధ్యక్షుడు పర్వతం సతీష్ కుమార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఐనాపురం నారాయణ,రాష్ట్ర అంబేద్కర్ ఆజాతి అధ్యక్షులు కొంగరి నరహరి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల రామ్ నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి చింతల గారి వెంకట స్వామి,హిందూ బిసి రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి నరసన్న,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లిబిల్లి కుమారస్వామి , బీసీ నాయకులు కుమ్మరి నాగరాజు తదితరులు పెద్దలు పాల్గొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.




# అక్రమ సంబంధంతో భర్తను హత్య చేయించిన భార్య

వలిగొండ మే 16 ప్రజా గొంతుక ప్రతినిధి

మండలంలోని సంగెము.గ్రామంలో భీమలింగం కత్వ వద్ద. రెండు రోజుల క్రితం మృతదేహం లభించడం జరిగింది. సంగెము.గ్రామ పంచాయతీ కార్యదర్శి కుక్కుడాల. జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు. వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగింది శుక్రవారం రామన్నపేట సిఐ వలిగొండ ఎస్సై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భువనగిరికి చెందిన బేరు. సురేష్ ఇటీవల భీమలింగంకత్వలో మృతదేవం లభ్యం కావడంతో పోలీసులు విచారణ చేపట్టగా బేరు సురేష్ భార్య మంగ అక్రమ సంబంధం పెట్టుకొని పల్లెర్ల స్వామి అనే వ్యక్తితో హత్య చేయించడం జరిగింది పోలీసుల సమక్షంలో నేరం ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచి.రిమాండ్ చేయడం జరిగింది అని పోలీసులు తెలిపారు ఈ సమావేశంలో రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ ట్రైనింగ్ ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనతోనే డెంగ్యూ నివారణ సాధ్యం

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండలం కేంద్రంలోని శుక్రవారం ప్రధాన కూడలి వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో ఎలిగేడు దూళికట్ట సుల్తానాపూర్ గ్రామంలో ప్రపంచ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా,,వైద్య ఆరోగ్య అధికారి నిస్సి క్రిస్టినా మాట్లాడుతూ ప్రజలు వారింటి పరిసరాలను పరిశుభ్రం ఉంచుకోవాలని ప్లాస్టిక్ వంటి ప్రార్ధాలు నిల్వ చేయకూడదని దోమలు తెరలు కూడా ఇంట్లో ఏర్పాటు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లక్ష్మణ్, ఏఎన్ఎంలు, డా,, సింధూర, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డికి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ప్రెస్ క్లబ్ 1నూతన కార్యవర్గం ఎన్నిక

మండల అధ్యక్షునిగా తిరుమలాపూర్ ధనంజయ గౌడ్.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ప్రెస్ క్లబ్ -1 నూతన కార్యవర్గాన్ని జిల్లా రిపోర్టర్లు మోత్కూర్ సురేష్,వేమన్న, నర్సిములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షునిగా తిరుమలాపూర్ ధనంజయ గౌడ్, (తెలంగాణ సమాజం),ప్రధాన కార్యదర్శి బొంరెడ్డి పల్లి నల్లమల్ల మొగులయ్య (నిజం 6టీవీ),ఉపాధ్యక్షునిగా దోరెపల్లి శ్రీనివాస్ (చంద్ర న్యూస్),గౌరవ అధ్యక్షులుగా ఎర్రం రాములు (క్రైమ్ మిర్రర్),కోశాధికారిగా పుట్టపహాడ్ చంద్ర శేఖర్ (తెలంగాణ కేసరి),సంయుక్త కార్యదర్శులుగా పాలేపల్లి వెంకటేష్ ( తెలంగాణ ఎక్స్ ప్రెస్),చిట్టెల కృష్ణా (నమస్తే న్యూస్),లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కమిటీ సభ్యులు: ఘంటసాల పెంటయ్య (ప్రజా గొంతుక), అంతారం హన్మంత్ (మనసాక్షి), మోత్కూర్ కృష్ణ (ఎబి న్యూస్),నెమలికంటి కృష్ణ (ఎన్ 99 న్యూస్),అంతారం ప్రవీణ్ (వి -5 న్యూస్),శావుకు కేశవులు జనం సాక్షి.చిట్టెల విజయ్ కుమార్ (ఆర్సి పరిగి),నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నాపైన నమ్మకాన్ని ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగా పాత్రికేయుల సమస్యల పట్ల ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# కలుపు మందులకు బదులుగా కలుపు తీస్తేనే రైతులకు మేలు

**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**



చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామంలోని శుక్రవారం రోజున వార్డ్ ఆఫీస్ వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం మాట్లాడుతూ వరిలో పత్తి పంటలలో తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. మరియు రసాయన ఎరువులను కొనుగోలు చేసిన తర్వాత రసీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించడం జరిగింది.అలాగే రైతులకి మండల వ్యవసాయ అధికారుల యొక్క సలహాలను సూచనలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శాస్త్రవేత్తలు డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ వరిలో నూతన వంగడాలను వాడాలని అందులో కేఎన్ఎం 1638,ఆర్ఎన్ఆర్ -15048 మరియు నాలుగు నెలల వంటకాలం కలిగిన రకాలను వాడాలని సూచించారు. వరికి యూరియాను మూడు దఫాలుగా వేయాలని, పత్తిలో నాలుగు దఫాలుగా వేయాలని సూచించారు.శాస్త్రవేత్త డాక్టర్ స్పందన మాట్లాడుతూ వరిలో సాగునీటిని అవసరం మేరకే వాడాలని,పిలక దశ వరకు ఆరుతడిగా నీటిని ఇవ్వడం వల్ల ఎక్కువ పిలకలు వచ్చి దుబ్బు ఎక్కువగా వచ్చి దిగుబడి కూడా అధికంగా వస్తుందని సూచించడం జరిగింది.వీలైనంతగా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు.శాస్త్రవేత్తలు వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల మరియు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ఎరువులు పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి చెట్లను పెంచుట వరి పత్తి మరియు కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారం వివరించడం జరిగింది.చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్యకు మాట్లాడుతూ సీజన్ కు ముందే మహోత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామం, శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుంది. గతంలో తంగేడు,జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారు. ఇప్పటి పరిస్థితులుకు అనుగుణంగా జీలుగా జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలి అని సూచించారు. కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# 16,వ వార్డు లో సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 16,వ వార్డు తంగడపల్లి సాయి నగర్ కాలనీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన చేయడం జరిగినది. అట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఆయనతో పాటు టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎండీ బాబాషరీఫ్,రావుల స్వామి, ఆవుల యేసు,శ్యామకూరి యాదయ్య,ఎండి ఏజాస్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జూలై9 వరకుదేశవ్యాప్తంగానిరసనలు,ఆందోళనలు

మే 20 నుంచి కేంద్ర కార్మిక సంఘాల సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలి: ఏఐటీయూసీ పర్వతాలుహైదరాబాద్, మే 16(ప్రజా గొంతుక)





కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మే 20న దేశవ్యాప్తంగా సమ్మె ప్రారంభమై జూలై 9 వరకు విస్తృతంగా నిరసనలు, ఆందోళనలు, ప్రచార కార్యక్రమాలు కొనసాగనున్నట్టు ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు. మే 15న న్యూఢిల్లీ లో జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.ఇప్పటికే 27సార్లు దేశవ్యాప్తంగా సమ్మెలు నిర్వహించిన కార్మిక సంఘాలు, 28వసారి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మళ్లీ సమ్మె బాట పడుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికులకు నష్టాన్ని కలిగించేలా 4 లేబర్ కోడ్లను కేంద్రం తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలిఈ దేశవ్యాప్త సమ్మెలో అన్ని రాష్ట్రాల, జిల్లాల అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పర్వతాలు పిలుపునిచ్చారు. కార్మికుల మధ్య చైతన్యం తీసుకురావాలని, మే 20 నుండి జూలై 9 వరకు నిరంతర ఉద్యమాలు కొనసాగాలని తెలిపారు.ఉగ్రవాదాన్ని ఖండించిన కార్మిక నేతజమ్ము కాశ్మీర్‌లో పహిల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు భారత సైనికుల వేషంలో 26 మంది అమాయక పర్యాటకులను చంపిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. మతం పేరిట మారణహోమం సృష్టించిన ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్చించాలికార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, అప్పటివరకు నిరసనలు, ఆందోళనలు, సమ్మెలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను ఘనవిజయంగా చేయాలని పిలుపునిస్తూ%ో% "ఈ పోరాటం కేవలం కార్మికులది మాత్రమే కాదు. ఇది రైతులు, ప్రజల సమస్యలపైనా ఉంటుంది. అందరూ ఐక్యంగా భాగస్వాములవ్వాలి" అని పర్వతాలు పేర్కొన్నారు.పానుగంటి పర్వతాలు,ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



# సునీత లక్ష్మారెడ్డికి ఆహ్వానపత్రిక అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 16:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా నిర్వహించిన శ్రీ గురు పీఠం ప్రారంభోత్సవము మూడు నాలుగు ఐదు తేదీల్లో సాయిబాబా,దత్తాత్రేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఉత్సవాల సందర్భంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం శివకుమార్ గౌడ్, గౌరవ సభ్యులు శ్రీ రాజా రమణ గౌడ్ వారి ఆధ్వర్యంలో, సికిందలాపూర్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి తదితరులు కలసి జూన్ మూడు నాలుగు ఐదు తేదీలలో జరగబోయే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట చేయబడే దివ్యమూర్తుల పూజా కార్యక్రమానికి రావలసిందిగా శ్రీ గురు పీఠం ట్రస్ట్ తరఫున ఆహ్వాన పత్రికను అందజేయడమైనది. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తప్పకుండా వస్తామని చెప్పారు.



# పేదింటి ఆడపడుచు పెళ్లికి, రూ10,016/-లు

కానుకగా అందజేసిన వడ్డేపల్లి సూరి.
ప్రజా గొంతుక ప్రతినిధి/ఎద్దుల దేవేందర్ రెడ్డి, జోగులాంబగద్వాలజిల్లా.

జోగులాంబగద్వాలజిల్లాఆలంపూర్.నియోజకవర్గంవడ్డేపల్లిమున్సిపాలిటీకేంద్రంఅయినశాంతినగర్,పట్టణంలోనిరామచంద్రనగర్,కాలనీలో( 9వ వార్డు)గురువారంవడ్డే శారదమ్మ,వడ్డేవెంకటేశ్వర్లకుమార్తెజాహ్నవి(శిరీష) వెడ్స్ ధనుంజయ్ పెళ్లి వేడుకకు హాజరైన మాజీమున్సిపల్,చైర్మన్ ఆర్ఎస్,కరుణభర్తవడ్డేపల్లిసూరిపేదింటిఆడపడుచుపెళ్లికిహాజరై,నూతనవధూవరులకుఅక్షింతలువేసి,ఆశీర్వదించి అనంతరంపెళ్లికానుకగా రూ10016/-లుబహుమానంగా అందజేసి వధువువరుడులకు(నూతనదంపతుల)కుశుభాకాంక్షలుతెలియజేసితన ఉదారతను చాటుకున్న వడ్డేపల్లి సూరి.

# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఆవిష్కరణ

అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించిన ఎం ల్ సి ప్రొఫెసర్ కోదండరామ్ ప్రొఫెసర్ కాసిం పి ఓ డబ్ల్యు నాయకురాలు సంధ్య
ప్రజా గొంతుక న్యూస్ తిరుమలాయపాలెం



తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఎం ల్ సి ప్రొఫెసర్ కోదండరామ్ ,ప్రొఫెసర్ కాసిం , పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు సంధ్య ప్రారంభించారు. అనంతరం విగ్రహానికి మండలంలోని ప్రజాప్రతినిధులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో మాగి వెంకన్న (పోస్ట్ డాక్టోరల్ ఫెల్లో) అధ్యక్షతన..ఎం ల్ సి ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ. ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కు వచ్చిన చిన్న ఆలోచన ఆయనను ప్రపంచ జ్ఞానిగా, ప్రపంచమేధావి అని తెలిపారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరు సాధించలేని ఉ న్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని అమలుచే యడంతో తీవ్రలోపం ఉందని, దీనివల్ల దేశంలో ప్రమాదకర అవకతవకలు జరుగుతున్నాయన్నా రు. ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పదంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు.ఈ దేశం ప్రజలకోసం భవిష్యత్ తరాలకోసం రాజ్యంగ నిర్మాతగా సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధునిగా చేసిన కృషి, త్యాగం అజరామరం. కేవలం దళితులు, గిరిజనులు బహుజనులు, భారతదేశ ప్రజలు మాత్రమే కాదు.. వివక్షను ఎదుర్కొనే ప్రతి చోటా అంబేద్కర్ ఆశయం సాక్షాత్కారం అవుతుంది.పి ఓ డబ్ల్యు నాయకురాలు సంధ్య అంబేద్కర్ మహాశయుడు విశ్వ మానవుడు. వారి కృషి ఒక్కటని చెప్పలేం. వారికి మనం ఎంత చేసుకున్నా తక్కువే. అత్యున్నత స్థాయిలో వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అంటే వారి అత్యున్నత ఆశయాలను అనుసరించేందుకు నిత్యం స్ఫూర్తి పొందడమే' అని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రజా ప్రతినిధులు, యావత్ ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలి అన్నారు .. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో . ముఖ్య అతిథిలు. సి ఖాసిం ఉస్మానియా యూనివ్సిటీ ప్రిన్సిపాల్. కోదండరాం ఎంఎల్ సి, పోలిపొంగు ముత్తయ్య రిటైర్ ఉస్మానియా యూనివర్సిటీ. సంధ్య %జూశీష% జాతీయ నాయకురాలు, ముడు వెంకన్న, బీఎస్పీ నాయకులు పాలేరు నియోజకవర్గం నాయకులు వెన్నెబోయిన రమేష్, కొమ్ము శ్రీను, కీసర సంక్తీర్ రెడ్డి,రాజేంద్రప్రసాద్ చింతరాల నాగభూషణం, కోట మార్తి సుదర్శన,మరియు కమిటి సభ్యులు మాగి వెంకన్న, యతకులా నగేష్,మాగి లక్ష్మయ్య మాగి బాలకృష్ణ, మందరీ సతిరెడ్డి, మోటపోతుల శ్రీనివాస్,పల్లి నాగయ్య,మాగి ఉపేందర్, మాగి రాకేష్,మాగి సంతోష్,మాగి ఉప్పలయ్య,మహిళలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 16 ( ప్రజాగొంతుక) :




శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ నివాసి అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, శుక్రవారం వారికి మంజూరు అయిన ఎల్.ఓ.సీ రూ.1,50,000/- లెటర్ ను నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితుడుకి అందచేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది నిలుస్తుందని వివిధ వ్యాధులతో బాధపడుతున్నపేదలకు వైద్య సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు సయ్యన్న, బిసి నాయకులు రాంచందర్ యాదవ్, మల్లేష్, రెహ్మాన్, సుధాకర్, యాదయ్య, కోటేశ్వర రావు, లక్ష్మణ్, రామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ మాజీ ఛైర్మెన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని సీనియర్ ఫోటో గ్రాఫర్ కందగట్ల క్రిష్ణ జ్యోతి కుమారుడు ఉదయ్ తో చందన వివాహం లక్కారం ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ ఎండీ బాబా షరీఫ్, కొయ్యడ సైదులు, ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ధర్బర్ కేఫ్ ప్రారంభించిన మారుతి కిరణ్ బూనేటి


ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్

పరిగి నియోజకవర్గ,పరిగి పట్టణ కేంద్రంలో నూతన దర్బార్ కేఫ్ ప్రారంభోత్సవానికి మహిపాల్ గారి ఆహ్వానం మేరకు హాజరై రిబ్బన్ కటింగ్ చేసి కేఫ్ ని ప్రారంభించిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వారి స్వయంకృషితో ఎదగాలని అన్నారు,ఈ కార్యక్రమంలో కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి, సెంటర్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, పూడూరు మండల అధ్యక్షులు తుంపల్లి రాఘవేందర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, మంచంపల్లి నరసింహులు, రాఘవేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, బిజెపి యువ నాయకులు ప్రకాష్ స్థానిక నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# నిబద్ధత కలిగిన నాయకుణ్ణి కోల్పోయిన ఉప్పల్ ప్రజానీకం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడిపల్లి మండలం/ ప్రజా గొంతుక



నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డకోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు.శుక్రవారం ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గారి సంతాప సభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందిఅనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూతన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి గారి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి క్యామ మల్లేష్ కురుమ, చిల్కానగర్ డివిజన్ లోనీ వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, చిల్కానగర్ డివిజన్ మల సంఘం సభ్యులు అలిబిలి మహేందర్బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, రాజి రెడ్డి గారి అభిమానులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# యువ వైద్యుడు ఆత్మహత్య ఘటనపై స్పందించిన మాజీ జడ్పీటిసి విశాలశ్రావణ్ రెడ్డి

డా. కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జిల్లా శిశుసంక్షేమ శాఖ చైర్పర్సన్

కేశంపేట, మే 16 (ప్రజా గొంతుక ప్రతినిధి):




రంగారెడ్డి జిల్లా పరిధిలోని కేశంపేట మండలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని మాజీ జడ్పీటిసి సభ్యురాలు, రంగారెడ్డి జిల్లా మాజీ శిశు సంక్షేమ శాఖ చైర్పర్సన్ శ్రీమతి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి స్వయంగా పరామర్శించారు.ఇటీవల డా. వెంకన్న బాబు కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటనపై ఆమె తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను, మృతుని భార్య డాక్టర్ రజితను ఓదార్చిన ఆమె, "ఇలాంటి విషాద ఘటనలు మనసును కలిచివేస్తాయి. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు ఎన్నో కుటుంబాలను శాశ్వతంగా విషాదంలోకి నెడతాయి. సమాజంగా మనందరం మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి"అని పేర్కొన్నారు.ఈ సమయంలో ఆమె బాధిత కుటుంబ సభ్యులకు మానసికంగా అండగా ఉండేందుకు భరోసా కల్పించారు. యువతలో ఎదురయ్యే ఒత్తిడులను తీర్చేందుకు సానుకూలత, మానసిక బలాన్ని పెంచే విధంగా సమాజం ముందడుగు వేయాలని ఆమె కోరారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాంద్ర శ్రావణ్ రెడ్డి కూడా వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించి, తీవ్ర సానుభూతిని తెలియజేశారు. "ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి మానసికంగా అండగా నిలిచే బాధ్యత మనందరిది" అని ఆయన అన్నారు.ఒక విద్యావంతుడి వెలితి కుటుంబానికే కాదు, సమాజానికీ గాయమే. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మానసిక ఆరోగ్యంపై చైతన్యాన్ని కల్పించాల్సిన సమయం వచ్చింది.




## డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 16 (ప్రజాగొంతుక) : జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంటమోలజీ ఎస్సీ వెంకటమనికరణ్, ఎఈ తనూజ, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి, రవి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఏంటమోలజీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్షర రేఖ పత్రిక విలేఖరి తమ్ముని విహా వేడుకలో పాల్గొన్న పుర ప్రముఖులు

చేర్యాల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి చేర్యాల డివిజన్లోని కొంద్ర జానీ అక్షర రేఖ పత్రిక విలేకరి తమ్ముని వివాహ వేడుకల్లో చిలకనగర్ మాల సంఘం సీనియర్ సభ్యులు కోంద్రా రాములు దేవుళ్ళపురుషోత్తం, అనుముల వీరు, వెంకట్ ,షెడ్యూల్ కులాల సంఘాల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాసశేఖర్, మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిది ,చిలకనగర్ మాల సంఘం జాయింట్ సెక్రటరీ మంచినీళ్ల శ్రీనివాస్ మేడిపల్లి మండలం సీనియర్ రిపోర్టర్ అంజన్ కుమార్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. మేడిపల్లి మండలం సీనియర్ రిపోర్టర్ అంజన్ కుమార్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ప్రతిమను ఇరువురికి ఇవ్వడం జరిగినది

## క్రీడాకారులకు అండగా శరత్ కుమార్ రెడ్డి



ప్రజా గొంతుక,పరిగి డివిజన్ ప్రతినిధి: విజయ్ కుమార్ పరిగి నియోజకవర్గ కేంద్రంలో న్యూ బ్రిలియంట్ హై స్కూల్ ఆవరణలో16వ రోజు కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని సందర్శించి క్రీడా కారుల బాగోగులను తెలుసుకొని అత్యవసరల నిమిత్తం ఖర్చుల కోసం,20,000 రూపాయలు దాతగ ముందుకు రావడం జరిగిందని సమ్మర్ క్యాంప్ అసోసియేషన్ పరిగి కమిటీ సభ్యులు లిజరుప్ల శ్రీను నాయక్ మరియు విస్లావత్ రమేష్ నాయక్ తెలియపరిచారు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కే ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ కొమ్మారెడ్డి శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని క్రీడాకారులందరూ నైతిక విలువలతో కలిగి ఉండాలని మీపై ఉంచుకున్న మీ తల్లీ దండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని అని అన్నారు మీకు ఎలాంటి సమస్య వచ్చిన నాకు తెలియపరచాలని వచ్చే సంవత్సరం నుండి క్రీడాకారులకు మ్యాట్ పైనే ఆటలు ప్రాక్టీస్ చేసుకోవాలని క్రీడాకారులకు ఉద్దేశించి అన్నారు ఈ మ్యాట్ ని తనే స్వయంగా ఇప్పిస్తానని ఒప్పుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో జరుపల శ్రీను నాయక్, విస్లావత్ రమేష్ నాయక్, శ్రవణ్ ముదిరాజ్, శివకుమార్, రిషి, క్రీడాకారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శంషాబాద్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్‌ను సన్మానించిన వామపక్ష నేతలు

శంషాబాద్, మే 16 (ప్రజా గొంతుక, ఆర్ ఆర్ గౌడ్):శంషాబాద్ ఆర్జిఐ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవలే నూతనంగా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్‌ను సిపిఐ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రా గిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్‌ను అభినందిస్తూ మాట్లాడుతూ,న్యాయసమ్మతంగా, ప్రజల ప్రయోజనాలను కేంద్రబిందువుగా చేసుకొని పోలీసులు పనిచేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పారదర్శకత, బాధ్యతా నిబద్ధత ఉండాలని" అన్నారు.పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత దగ్గర కావాలని, గ్రామాల, పట్టణాల స్థాయిలో ప్రజల సమస్యలను గమనించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. శంషాబాద్ ప్రాంతం విస్తరిస్తున్న నేపథ్యంలో నేరాల నియంత్రణకు పోలీసు విభాగం మరింత ప్రభావవంతంగా పనిచేయాలన్నదే తమ ఆకాంక్ష అని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజల విశ్వాసం పొందడం పోలీసుల ప్రధాన బాధ్యత. శంషాబాద్ ప్రాంతంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరితో కలిసికట్టుగా పనిచేస్తాను. ప్రజాప్రతినిధులు, సంఘ సంస్కర్తలు సూచనలు, సహకారం కోరుకుంటాను," అని తెలిపారు.సన్మాన కార్యక్రమం సానుకూల వాతావరణంలో జరిగింది. చివరగా సిపిఐ నేతలు ఏసీపీకి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## జనహృదయ నేత మొగుళ్ళ భద్రయ్య జన్మదిన వేడుకలు

### జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్



ప్రజా గొంతుక/మల్యాల

జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ళ భద్రయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలో ఎన్హెచ్ఆర్సీ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యులు కేక్ కట్ చేసి డాక్టర్ భద్రయ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న సేవలను సభ్యులు అభినందించారు. మానవ హక్కుల కోసం ఆయన కొనసాగిస్తున్న పోరాటం అందరికీ ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి సామల లక్ష్మీ నారాయణ, జగిత్యాల రూరల్ ప్రధాన కార్యదర్శి మ్యాన మధు,తదితరులు



## మద్రాస్ తాటి బెల్లంకాఫీ హొటల్,నుఘనంగాప్రారంభించిన. పూజారి,నరసింహయ్య, ఇమామ్ సబ్ ఈక్రమ్ అంజర్, పాస్టర్ అనూక్.

ప్రజా గొంతుక ప్రతినిధి/ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లాఎర్రవల్లి మండలం ఎర్రవల్లి చౌరస్తా నందు మద్రాస్ తాటి బెల్లంకాఫీ వారిహొటల్,నుభగవంతుడి ఆశీర్వాదాలను అందిస్తూ,మరియు దైవ ప్రార్థనలతోనరసింహయ్య (శ్రీశివాంజనేయ దేవాలయ పూజారి), ఈక్రమ్,హంజర్(ఇమామ్ సబ్ ఎర్రవల్లి),హనోక్ (పాస్టర్ ఎర్రవల్లి చర్చ్) చేతులమీదుగామద్రాస్,తాటిబెల్లంకాఫీహొటల్ బ్రాంచ్ ను ప్రారంభింప చేయడంచాలాసంతోషకరంగాఉందనీఈకార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడంజరిగింది.

ఈకార్యక్రమంలోపాల్గొన్నగ్రామపెద్దలకి,నాయకులకి,యువకులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలుతెలియ చేసిన,పల్లె రాజు..